పహల్గాం మృతులకు నివాళి

భైంసాటౌన్/లక్ష్మణచాంద/ఖానాపూర్/సారంగపూర్/నిర్మల్‌చైన్‌గేట్/భైంసారూరల్: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి గురువారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. భైంసాలో పట్టణ సీడ్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గాంధీగంజ్ గేట్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. పలువురు ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. భైంసా బస్టాండ్ ఎదురుగా అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు చేతపట్టి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కమల జిన్నింగ్‌లో సాయంత్రం కొవ్వొత్తులతో అంజలి ఘటించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి నారాయణ్‌రావు పటేల్ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరుతూ లక్ష్మణచాందలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దుబాయిలోని జెబల్‌అలీ ప్రాంతంలో నిర్మల్, నిజామాబాద్ తదితర జిల్లాలకు చెందిన కార్మికులు మౌనం పాటించి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జగన్నాథ్‌రావు చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. మృతులకు సారంగపూర్‌లోని అంబేడ్కర్ విగ్రహం



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న హిందువాహిని కార్యకర్తలు

ఎదుట కొవ్వొత్తులతో బీజేపీ మండల అధ్యక్షుడు కాల్వ నరేశ్ నివాళులర్పించారు.

- జిల్లాకేంద్రంలో ఐఎంఏ ఆధ్వర్యంలో అమరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం డాక్టర్స్ లేన్‌లోని జనప్రియ సిటీ స్కాన్ ప్రాంగణం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ ముష్కరుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, వైద్యులు అప్పాల చక్రధారి, రమేశ్, ముకేశ్, ఉప్పు కష్ణంరాజు, శ్రీనివాస్, నాగరంజని, శ్రీకాంత్, వెంకటరమణ,యోగేష్, ప్రవీణ్, వేణుగోపాలకృష్ణ,బీఎల్ఎన్ రెడ్డి, సుచిన్ పాల్గొన్నారు.
- హిందువాహిని నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద చౌక్ నుంచి గాంధీచౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల ఫొటోలను తగులబెట్టారు. ఆర్ఎస్ఎస్ జిల్లా ధర్మాజాగరణ బాధ్యుడు రాజేష్ సింగ్, హిందువాహిని పట్టణ అధ్యక్షులు మంద పవన్, సహ సంయోజక్ ముకేష్, ఆకాష్, మనోజ్, మహేష్, బద్రి సాయి, సాయి తేజ, సాయి దేశ్పాండే పాల్గొన్నారు.
- భైంసా మండలం మహాగాంలో హిందూవాహిని ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భైంసాటౌన్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



భైంసాటౌన్: నివాళులర్పిస్తున్న ముస్లింలు



సారంగాపూర్‌లో..



ఐఎంఏ ఆధ్వర్యంలో..



దుబాయ్‌లో నివాళులర్పిస్తున్న గల్ఫ్ కార్మికులు



లక్ష్మణచాందలో..

తవ్వినకొద్దీ బయటపడ్డ ఉపాధి అక్రమాలు

- మహావీర్‌తండా గ్రామసభలో ఆగ్రహించిన గ్రామస్తులు

సారంగపూర్: మండలంలోని మహవీర్‌తండాలో గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పథకంలో చోటు చేసుకున్న అవినీతిని వెలికితీసేందుకు వచ్చిన సామాజిక తనిఖీ బృందాలు తవ్వినకొద్దీ అక్రమాల చిట్టా ఒక్కోటి బయట పడింది. మహవీర్‌తండా పంచాయతీ పరిధిలోని మహవీర్‌తండా, దుర్గానగర్ గ్రామాల్లో దాదాపు 24 మంది కూలీలు పనులు చేయకున్నా చేసినట్లు సీనియర్ మేట్‌లు హాజరువేయడంతో దాదాపు రూ.4 లక్షలకు పైచిలుకు నిధులు దుర్వినియోగమయ్యాయి. తనిఖీబృందం సభ్యులు గ్రామసభలో వివరాలు వెల్లడిస్తుండగానే పనులు చేయని వారి ఖాతాల్లో డబ్బులు ఎలా వేస్తారని అధికారుల తీరుపై మండిపడ్డారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కాలువిరిగి ఏడాదిపాటు మంచం పట్టగా ఆయన ఖాతాలో



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఆర్పీ సాంబశివచారి

రూ.20,108లు జమచేసి అందులోంచి సగం డబ్బులు సీనియర్ మేట్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. గ్రామంలో నివాసం ఉండని దాదాపు మూడు కుటుంబాలు పని చేయకపోయినా వారు పనిచేసినట్లు చూపించి సుమారు రూ.65వేల వరకు డబ్బులు కాజేశారని ఆగ్రహించారు. ఇదేంటని అడిగితే హాజరు వేయడానికి ఆలస్యంగా వస్తున్నారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎస్ఆర్పీ సాంబశివచారి, డీఆర్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నెల 29న సామాజిక తనిఖీ ప్రజావేదికలో జిల్లా అధికారుల ఎదుట ఈ అక్రమాలను ఉంచుతామని వారి సమక్షంలో విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. దీంతో గ్రామస్తులు శాంతించారు. కార్యదర్శి స్రవంతి ఉన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రామారావు పటేల్

తానూరు/భైంసారూరల్: పీఏసీఎస్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ కోరారు. తానూరులోని డాంగ్‌పల్లి వ్యవసాయ గోదాంలో ఎమ్మెల్యే, భైంసా మండలం మహాగాంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్‌తో కలిసి జొన్నల కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా అధికా రులతో మాట్లాడి తానూరులోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రంలోనే పంట విక్రయించాలన్నారు. అనంతరం రైతును సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందర్‌రావ్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్,



తానూరు: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

వైస్ చైర్మన్ నాగనాథ్, తహసీల్దార్ లింగమూర్తి, మాజీ సర్పంచులు రాకేశ్, చిన్నన్న పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ద్వారా జొన్న కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశ్, ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, పీఏసీఎస్ డైరెక్టర్ మహేశ్, పాల్గొన్నారు.

నేడు భూభారతిపై అవగాహన

సారంగపూర్: మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ అభిలాష అభినవ్ హాజరవుతారని పేర్కొన్నారు. అన్ని గ్రామాల రైతులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

క్లుప్తంగా

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

భైంసాటౌన్: యువత, పెద్దలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్పీ అవినాష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఏపీనగర్‌లో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 66 బైక్‌లు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల బారిన పడి మోసపోవద్దని, సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ మోసాల నివారణ, రోడ్డు భద్రత, ఉపాధి, తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో సీఐ గోపినాథ్, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ఆర్అండ్‌బీ డివిజన్ కార్యాలయంలో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి రవికుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వ నమోదు అందజేశారు. ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జవాద్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీ ఎస్.మోహన్‌రెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ ఎం.గంగాధర్, నిర్మల్ అర్బన్ యూనిట్ కోశాధికారి టి.శ్రీకాంత్, కల్చరల్ సెక్రటరీ పి.వెంకటరమణ, నాయకులు ఈ.సుధాకర్, అజారుద్దీన్, కె.నర్సయ్య, మన్సూర్ అహ్మద్, ఎస్.భాగ్యలక్ష్మి, పి.వెంకట రాములు, టి.ముత్తేశ్, టి.శ్యాంసుందర్, కే.శంకర్, ఏ.ముత్తన్న పాల్గొన్నారు.

వాజ్‌పేయి ప్రసంగాలు స్ఫూర్తిమంత్రాలు



నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి ప్రసంగాలు స్ఫూర్తిమంత్రాలు, ఆయన కవితలు పదునైన నిప్పు కణికలు అని బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నాయకులు, అటల్ జీతో అనుబంధం ఉన్న నేతలతో సదస్సు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అర్జున్, కార్తీక్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దిలావర్‌పూర్: పౌరసరఫరాల శాఖ, సమన్వయంతో మండలంలోని బన్సపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ పీ.వీ.రమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఏవో రాజశేఖర్‌రెడ్డి, ఏఈవో మౌనిక, పీఏసీఎస్ సీఈవో సుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నిర్మల్‌చైన్‌గేట్: ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన జిల్లా విద్యార్థులను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అభినందించారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తహరిం, జోహా మహావీష్, సమ ఫిర్ దోస్, శ్రీహర్ష, లక్ష్మీప్రసన్నలు అభినందించి ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, పట్టణ అధ్యక్షులు నాందెడపు చిన్ను, కొట్టే శేఖర్, గాజుల రవి కుమార్, జిషాన్ అలీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను క్షమించేది లేదు'

నిర్మల్‌చైన్‌గేట్: పదేళ్లుగా ఆర్టీసీ కార్మికుల శ్రమను దోచుకుని పనిభారంతో వారు ఆత్మహత్యలకు పాల్పడితే యూనియన్ నాయకుల నోరెత్తకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీని క్షమించే ప్రసక్తే లేదని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నిర్వహించే సభకు ఎవ్వరు వెళ్లొద్దని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మే 7న తలపెట్టిన టీఎంయూ సమ్మెకు యూనియన్లకు అతీతంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు.

స్తంభాన్ని సరిచేశారు..

సాక్షి స్పందన

లక్ష్మణచాంద: మండలంలోని పీచర సమీపంలోని వరి పొలంలో స్తంభం వంగి ప్రమాదకరంగా మారింది. రైతు పంట కోతకు ఇబ్బందిగా ఉన్న తీరు గురించి »స్తంభం పడేదాకా పట్టించుకోరా? శీర్షికన సాక్షిలో గురువారం ప్రచురితమైన కథనానికి విద్యుత్ ఏఈ మహేశ్, అధికారులు స్పందించారు. మండలంలోని పీచర సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని సరిచేయించారు. ఇందుకు



చొరవ తీసుకున్న 'సాక్షి'కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఎద్దు మృతి

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో రైతు చెన్న శ్రీనివాస్‌కు చెందిన ఎద్దు షార్ట్ సర్క్యూట్‌తో గురువారం మృతిచెందింది. ఎద్దు మేతకు వెళ్తుండగా మినీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైర్‌కు షార్ట్ సర్క్యూట్ అయి అక్కడికక్కడే మృతి చెందింది. లైన్ ఇన్‌స్పెక్టర్ దేవానంద్, లైన్‌మెన్ రాజులు ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఎద్దు విలువ సుమారు రూ.40వేలు ఉంటుందని, అధికారులు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరాడు.

ఆరోసారి మోటారు స్టార్టర్ చోరీ!

కుంటాల: కుంటాల శివారులోని నర్సరీ వద్ద ఉన్న రూ.4వేలు విలువ గల స్టార్టర్ బుధవారం రాత్రి చోరీగురైంది. గత 45 రోజుల క్రితం నర్సరీలోని మొక్కలకు నీరందించే రూ.25 వేల విలువచేసే మోటార్, స్టార్టర్‌ను దుండగులు ఎత్తుకెళ్లారు. ఇప్పటివరకు ఆరోసారి స్టార్టర్‌ను ఎత్తుకెళ్లారని పంచాయతీ కార్యదర్శి రాజబాపు తెలిపారు.

గేదెలు చోరీ

కుంటాల: మండలంలోని లింబా(బీ) గ్రామంలో బుధవారం రాత్రి గేదెలు చోరీకి గురయ్యాయి. న్యాయవాది రవీందర్ సింగ్‌కు చెందిన రెండు గేదెలు, రైతు జక్కుల సంతోష్‌కు చెందిన ఆవు, గ్రామ కోడె దూడను ఇంటి ఆరు బయట కట్టేసి ఉంచగా గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు.

సంక్షిప్తంగా

న్యూవెల్మల్‌లో భూముల సర్వే

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో గల భూములకు సర్వే గురువారం ప్రారంభించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పట్టా పాస్ పుస్తకం ఉండి, ధరణిలో పేరు ఉన్న 359 నంబర్లకు మొదటగా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీ1 పట్టాలకు రెండు వారాల్లో సర్వే పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. సర్వేయర్లు శ్రీనివాస్, యోహన్, ఖాదర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు

పుస్తెమట్టెలు అందజేత

ఖానాపూర్: మండలంలోని గోడలపంపు ఎస్సీ కాలనీకి చెందిన కొత్తూరు లక్ష్మి–నర్సయ్య దంపతులకు నలుగురు కూతుళ్లు ఉన్నారు. వచ్చేనెలలో రెండో కూతురు మానస వివాహం జరగనుంది. యువతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో పట్టణానికి చెందిన ఓకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒడ్డెపల్లి అనుజ్ఞ–కృష్ణంరాజు దంపతులు గురువారం యువతికి పుస్తెమట్టెలతోపాటు చీర అందజేశారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

కడెం: ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పడిగెల భూషణ్‌ను మండలంలోని చిన్నబెల్లాల్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొదాని రమణాయాదవ్ గురువారం సన్మానించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు సతీశ్‌రెడ్డి, సత్తెన్న, మహేశ్, రవి, శ్రీనివాస్, మల్లేశ్, వెంకటేశ్, నవీన్, శివశంకర్ ఉన్నారు.

చిన్నారులకు వ్యాక్సినేషన్

కుభీర్: మండల కేంద్రంలోని హరిజనవాడలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు ఇమ్యునైజేషన్ టీకా(వ్యాక్సినేషన్)లను వైద్యసిబ్బంది వేశారు.అ దేవిధంగా పిల్లల బరువును తూకం చేశారు.

అర్హులనే గుర్తించాలి

ఖానాపూర్: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని జెడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. మండలంలోని దిలావర్‌పూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో గురువారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు, గ్రామస్తులు ఉన్నారు.

కుభీర్: మండలంలోని అంతర్ని ఆదర్శగ్రామంలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాన్ని ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, కార్యదర్శి విజయ్ పరిశీలించారు.

ఉపాధి పనులకు వెళ్లాలి

తానూరు: జాబ్‌కార్డు ఉన్నవారు ఉపాధి పనులకు వెళ్లాలని ఈజీఎస్ ఏపీవో శివలింగయ్య సూచించారు. మండలంలోని బామ్ని గ్రామంలో గురువారం పర్యటించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉదయం కూలీపనులకు వెళ్లి ఎండముదరక ముందే తిరిగి ఇంటికి రావాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీలోని మొలకలను పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి భరత్, టీఏ శివరాజ్ ఉన్నారు.

జొన్న రైతులకు టోకెన్లు

లోకేశ్వరం: మండలంలోని మన్మద్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో జొన్నలు విక్రయించే రైతులు టోకెన్లు పొందాలని పీఏసీఎస్ చైర్మన్ రత్నకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు టోకెన్లు పొందాలని సూచించారు. రైతులు పట్టాపాస్‌బుక్, ఆధార్, బ్యాంకు ఖాతాదారు జిరాక్స్‌లను తీసుకుని పీఏసీఏస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బోరు ఏర్పాటు

ముధోల్: మచ్కల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీటి అవసరాల కోసం బోరు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం బోరు వేయించినట్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు సూర్యవంశీ శ్రీధర్‌పటేల్ తెలిపారు. లాలు, గణేశ్ పోశెట్టి, దశరథ్, సాహెబ్‌రావు, యోగేష్ పాల్గొన్నారు.

ఓంకారేశ్వర ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్‌లో శ్రీ ఓంకారేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా జరిగింది. అర్చకులు హరీష్ ఆచార్య వైదిక బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు గంగరాజం తదితరులు ఉన్నారు.

వేసవి క్రీడా శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



నిర్మల్‌చైన్‌గేట్:డిప్యూటీ డైరెక్టర్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవికాల క్రీడా శిక్షణ శిబిరం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా యువజన, క్రీడల అధికారి బి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 19, గ్రామీణ ప్రాంతాల్లో 10 వేసవికాలం క్రీడా శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో..

క్రీడా పేరు	ఏర్పాటు చేసిన ప్రదేశం	పీఈటీ	సెల్ నంబర్
కబడ్డీ	ఆశ్రమ హైస్కూల్ రాంనగర్	దిలీప్	9951669635
బ్యాడ్మింటన్	ఆఫీసర్స్ క్లబ్	వి.భూమన్న	9963198021
సాఫ్ట్ బాల్	ఎన్టీఆర్ మినీ స్టేడియం	అన్నపూర్ణ	9440512607
బాక్సింగ్	ఎన్టీఆర్ మినీ స్టేడియం	సీహెచ్.స్వామి	9966677105
క్రికెట్	ఎన్టీఆర్ మినీ స్టేడియం	సుదర్శన్	8106108335
వాలీబాల్	ఎన్టీఆర్ మినీ స్టేడియం	కిషన్	9848942790
యోగా	ఎన్టీఆర్ మినీ స్టేడియం	ప్రదీప్	8919373302
టేబుల్ టెన్నిస్	ఆఫీసర్స్ క్లబ్	వి.భూమన్న	9963198021
చెస్	ఎన్టీఆర్ మినీ స్టేడియం	సాయిరాజ్	7997499264
భైంసా మున్సిపాలిటీ..			
ఫుట్‌బాల్	ఫ్యాక్టరీ గ్రౌండ్ పార్డిబి	గణేశ్	7893843487
వుషు	ఖేలో ఇండియా సెంటర్	జ్ఞానతేజ	9848518105
కబడ్డీ	కిసాన్ గల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల	సునీల్	9398366221
క్రికెట్	తెలంగాణ క్రీడా ప్రాంగణం	డి.ముత్తన్న	9705443491
తైక్వాండో	తెలంగాణ క్రీడా ప్రాంగణం	భూషణ్	9440954130

ఖానాపూర్ మున్సిపాలిటీ..

వెయిట్ లిఫ్టింగ్	ప్రభుత్వ జూనియర్ కళాశాల	షేక్ ఇర్ఫాన్	9963168632
వాలీబాల్	ప్రభుత్వ జూనియర్ కళాశాల	పోశెట్టి	9010082733
బ్యాడ్మింటన్	హైటెక్ సిటీ ప్రైవేట్ ఇండోర్ స్టేడియం	రాము	9494697723
హ్యాండ్ బాల్	ప్రభుత్వ జూనియర్ కళాశాల	రాము	9494697723
యోగా	ప్రభుత్వ జూనియర్ కళాశాల	షేక్ ఇమ్రాన్	9963168632
గ్రామీణ ప్రాంతాల్లో..			
ఖోఖో	ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆష్ట	పి.కృష్ణ	9573866008
వాలీబాల్ అండ్ ఆర్చరీ	ఆశ్రమ హైస్కూల్ ద్యాంగాపూర్	బి.రమేష్	8919248320
వాలీబాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జామ్	శామ్యూల్	9440516634
వాలీబాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చించోలి(బి)	అన్నపూర్ణ	9440512607
వాలీబాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిలావర్‌పూర్	జి.అంబాజీ	9441 382115
వాలీబాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్యాల్	వైపీ.రమణారావు	7989155616
ఖోఖో	లిటిల్ స్కాలర్ స్కూల్ లోలం	రాకేశ్	9553150588
యోగా	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మస్కాపూర్	ఇమ్రాన్	99631 68632
ఖోఖో	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సోన్	జి.చరణ్	9666265894
బాక్సింగ్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంజులాపూర్	సీహెచ్.స్వామి	996667105

పరామర్శ

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని కురన్నపేటకు చెందిన నిగులపు శంకర్, నిగులపు రాజు ఇటీవల వడదెబ్బతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు గురువారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు నందెడపు చిన్ను, కురన్నపేట మాజీ కౌన్సిలర్ నల్లూరి పోశెట్టి, అడపా పోశెట్టి, కుంట వేణుగోపాల్, కొట్టే శేఖర్, గాజుల రవికుమార్, ఒడ్నం నరేందర్, కత్తి సురేష్, జిషాన్ అలీ తదితరులు ఉన్నారు.

సారంగపూర్: ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో ఉంటున్న మండలంలోని యాకర్‌పెల్లికి చెందిన చిదుగు రాజేశ్వర్‌రెడ్డిని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన నిర్మల రాజు దుబాయిలో అనారోగ్యంతో, హనుమాన్ తండాలో ఇటీవల మృతిచెందిన మాజీ ఎంపీపీ పవార్ శెవంతాబాయి కుటుంబాన్ని ఓదార్చారు. శెవంతాబాయి మృతికి గల కారణాలను కుమారుడు తాజా మాజీ సర్పంచ్ పవార్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కొట్ల ఎర్రవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుమారులు మహేందర్, నరేందర్‌ను పరామర్శించారు. ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ, మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, నాయకులు తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌కు చెందిన హేమశ్రీ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు అట్ల రాంరెడ్డి, ఈటెల శ్రీనివాస్, ఒడ్నాల రాజేశ్వర్, సిరాజ్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కుంటాల: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ కమల్‌సింగ్ పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. డీటీ నరేశ్‌గౌడ్, ఆర్ఐలు అడెల్లు, రాజేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ మోహన్ తదితరులు ఉన్నారు.